కర్నూలు । నంద్యాల
వార్త
23 జనవరి 2023 సోమవారం పేజీలు 4

# సిద్ధేశ్వరంబ్యారేజ్ రాయలసీమ రైతన్నల హక్కు..

**- రాయలసీమ స్టీరింగ్ కమిటి కన్వీనర్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి**



**పాములపాడు టౌన్,జనవరి22,ప్రభాతవార్త :** రాయలసీమప్రాంతానికి జీవనాడి అయిన సిద్ధేశ్వరం బ్యారేజ్ రాయలసీమ రైతన్నల హక్కు అని రాయలసీమ స్టీరింగ్ కమిటి కన్వీనర్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధేశ్వరం-సోమశిల కొండల మధ్య కేంద్రప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఐకానికి వంతెన నిర్మాణాం రాయలసీమ అభివృద్ధికి దోహదపడదన్నారు.ఐకానికి వంతెనకు బదులుగా బ్యారేజ్ కం బ్రిడ్జ్ నిర్మిస్తే రాయలసీమ ప్రాంతానికి సాగునీరు-త్రాగునీరు పుష్కలభిస్తుందని తెలిపారు.కృష్ణానదిలో 600ల టియంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుందని సిద్ధేశ్వరం బ్యారేజ్ నిర్మాణం ద్వారా వృధా అవుతున్న నీటి రాయలసీమ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టలకు తరలిస్తే రాయలసీమ ప్రాంతం సస్యశామలం అవుతుందని తెలిపారు.సిద్ధేశ్వరం బ్యారేజ్ అవశ్యతలనె వెలుగెత్తిచాటేందుకు ఈనెల 28న సంగమేశ్వర క్షేత్రం నుంచి సోమశిల ప్రాంతం వద్ద నిర్మించ తలపెట్టిన ఐకానికి వంతెన నిర్మాణం వద్దకు ప్రజాప్రదర్శన యాత్రను నిర్వహిస్తున్న తెలిపారు.రాయలసీమ ప్రాంత ప్రజలు చలో సిద్ధేశ్వరం కార్యక్రమంలో పాలొ ్గని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రకమంలో రాయలసీమ స్టీరింగ్ కమిటి సభ్యులు నాగేశ్వరరావు,మండల నాయకులు యల్లయ్య,బుచ్చిరెడ్డి,బిసి సంఘం నాయకులు శంకరగౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని వలసలు..!

- కొనసాగుతున్న వలసల పరంపర
- స్థానికంగా ఉపాధి లేకనే పట్టణాలకు పరుగులు.. పెడుతున్న కూలీలు, రైతులు
- ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు విఫలం



**కొతాళం మండలంలో వలసల పరంపరం కొనసాగుతూనే ఉంది. రబీ సీజన్‌లో అధిక వర్షాల వల్ల రైతులు సాగుచేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. చేసేందుకు వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పనులు కూడా లేవు. దీంతో బతుకుదెరువు కోసం మూటాముల్లా సర్దుకొని బెంగళూరు, హైదరాబాద్, గుంటూరు తదితర పట్టణాలుక పరుగులు తీస్తున్నారు. స్థానికంగా ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. స్థానికంగా ఉపాధి పనులు కల్పిస్తే తాము ఇక్కడే పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తామని పలువురు వ్యవసాయ కూలీలు విలేకరుల ఎదుట వాపోయారు.**

**కౌతాళం, జనవరి22, ప్రభాతవార్త ;** వివరాల్లోకి వెళితే..... మండలకేంద్రమైన కౌతాళం, మండలంలోని బంటకుంట తదితర గ్రామాల్లో వందల కుటుంబాలు వలసబాట పట్టాయి. పిల్లాపాపలతో కలిసి వాహనాలోల పట్టణా లకు వలస వెళ్లారు. దీంతో గ్రామాలన్నీ ఖాళీ అవుతు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్థానికంగా ఉపాధి పనులు కల్పించి గిట్టుబాటు వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు వ్యవసాయ కూలీలు కోరుతున్నారు. అధికారులు ఉపాధి పనులు కల్పించ కుంటే పెద్ద సంఖ్యలో వలసల పరంపరం కొనసాగే అవకాశం ఉందని, గ్రామాలన్నీ పూర్తిస్థాయిలో ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంటుందని పలువురు ప్రజా సంఘాల నాయకులు వాపోతున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

**- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆస్పరి మండలం బైలుపత్తికొండ గ్రామ సర్పంచ్ భర్త రంగన్న, గ్రామ నాయకులు మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలను కలిశారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సుంకులమ్మ దేవాలయం నిర్మాణం కోసం రూ.50వేలు విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొనా ్నరు.

# కోసిగికి పట్టనున్న మహార్దశ..



ఎన్నో ఏళ్ల కోసిగి ప్రజలు కన్న కలలు నేడు సాకారం కానున్నాయి.. ప్రతి నిత్యం దాహార్తితో కొట్టుమిట్టాడుతున్న కోసిగి ప్రజలకు ఇక దాహార్తి నుండి పూర్తిగా విముక్తి కలుగనుంది.. ముఖ్యంగా కోసిగి రైతాంగానికి పులికనుమ నుండి సాగునీరు అందకపోవడంతో ఎంతో వేదనతో కుమిలి పోయారు.. అది కాస్తా నేడు తీరనుంది.. గత ఎన్నికల్లో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తనయుడు దరణీధర్‌రెడ్డి కోసిగి ప్రజలకు, రైతులకు తన తండ్రిని గెలిపిస్తే పులికనుమ నుండి కోసిగికి సాగు, తాగునీరు అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది.. కాగా ఈ విషయంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఈ సమస్యను సియం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి అపరభగీరధుడుగా మారి సియంతో ఈ పథకాన్ని మంజూరు చేయించు కున్నారు.. దీంతో రూ.5.60కోట్ల నిధులను మంజూరు చేయించుకుని డిపిఆర్‌ను సిద్ధం చేసుకుని ఈ బృహత్తర ప్రణాళికను అమలు చేసేందుకు ఎంఎల్ఎ తనవంతు కృషి చేయడం జరిగింది..

- తనయుడు ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎంఎల్ఎ..
- కోసిగికి సాగు, తాగునీరు సరఫరాకై ఎంఎల్ఎ భూమిపూజ..
- సాగులోకి రానున్న 2,800 ఎకరాలు..
- కోసిగి ప్రజలకు దాహార్తి నుండి విముక్తి..
- పులికనుమ నుండి ఎత్తిపోతలతో కోసిగికి సాగు, తాగునీరు..

2లో

**కోసిగి, జనవరి 22, ప్రభాతవార్త :** ఆదివారం జిఆర్‌పి ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ మురళీ, ఏఈ శంకర్‌లతో పాటు మైనర్ ఇరిగేషన్ డీఈ కిష్టన్న నాయక్, ఏఈ వెంకటేశ్వర్లు, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డిలతో కలసి ఎంఎల్ఎ కోసిగి సమీపంలోని పులికనుమ చెరువు కింద భాగంలోని ప్రధాన పంపింగ్ లైన్ వద్ద భూమిపూజలను నిర్వహించారు..కోసిగి ప్రజల చిరకాల వాంఛ పులికనుమ నుండి తమ ప్రాంతానికి సాగు, తాగునీరు రావాలని పట్టుపట్టిన నేపథ్యంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి నీటిపారుదల శాఖ అదికారులు, అలాగే సాగునీటి సంఘం మాజీ చైర్మన్ ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డిలతో ఈ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు.,. పులికనుమ పంపింగ్ పైప్‌లైన్ నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి దాదాపు 20 క్యూసెక్కుల నీటి వినియోగానికి రెండున్నర అడుగుల పైప్‌లైన్‌తో పనులు..

# విద్యార్థుల కల సాకారం చేసిన ఎంఎల్ఏ..!

- నూతన అదనపు గదులు ప్రారంభం
- విద్యకు అధిక ప్రాధాన్యత : ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం,జనవరి 22,ప్రభాతవార్త:** ఎన్నో సంవత ్సరాలుగా విద్యార్థులు ఎదురు చూస్తున్న కలను ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి సాకారం చేశారు.విద్యార్థుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నూతన అదనపు గదులను నిర్మించడంతో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు హర ్షం వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా నిర్మించిన 24 అదనపు తరగతి గదులను ఎంఎల్ఏ ఆదివారం ప్రారంభించారు. ముందుగా శిలాఫలకం ఆవిష్కరించి,రిబ్బన్ కత్తిరించి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భగా ఎం ఎల్ఏ మాట్లాడుతూ సుమారు రూ.4 కోట్లతో నూతన గదులను నిర్మించినట్లు చెప్పారు.గత టిడిపి హయంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టినా పని చేయలేదని ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో గదులను నిర్మించడంతో చాలా సంతోషం వేసిందన్నారు.ఈటీవల కాలంలో పలు ఎల్లో మీడియా ఛానల్లలో తన ఆరోగ్యం బాగా లేదని కావాలని బోగస్ ప్రచారం చేసినట్లు మండిపడ్డారు.ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా తన సోదరుడు సీతారామిరెడ్డి,నియోజకవర్గ ప్రజల ఆశీసు ్సలతో రాబోయే ఎన్నికల్లో నాలుగోసారి కూడా తానే ఎంఎల్ఏగా విజయం సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,సర్పంచ్ భీమయ్య,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,ఎంఈఓ మొయినుద్దీన్,ఎస్ఎస్ఏ ఏఈ కర్రెన్న,మల్లికార్జున.వైస్ ఎంపిపి రాఘవేంద్ర,ఉప సర్పంచ్ పరమేష్,ఎంపిటిసి వెంకటేష్ శెట్టి,విద్యాకమిటీ ఛైర్మెన్ సబ్‌జల్లి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్‌కు ఘనస్వాగతం..!

కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్‌కు బిజెపి జిల్లా నాయకులు ఆదివారం ఘనస్వాగతం పలికారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్,ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు,సీనియర్ నాయకులు కపిలేశ్వరయ్య,పార్థసారథి,కునిగిరి నీలకంఠలు కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్‌ను కర్నూలు గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా విట్టారమేష్,రాఘవేంద్ర నగరూరులతో పాటు జిల్లా బిజెపి శ్రేణులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో మంత్రి దేవాన్స్ చౌహాన్‌ను సన్మానించి సత్కరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి రాఘవేంద్ర నగరూరును బరిలో ఉన్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్‌తో కలిసి సోమవారం ఉదయం 9గంటలకు ప్రారంభించనున్నారు.

**కర్నూలు,జనవరి 22,ప్రభాతవార్త :**



మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు



మంత్రితో సమావేశమైన జిల్లా నాయకులు..



మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న విట్టా రమేష్..

## ప్రశాంతంగా కానిస్టేబుల్..
# ప్రిలిమినరీ రాత పరీక్షలు

- 33 కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు
- పరీక్ష కేంద్రాలను ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**నంద్యాల క్రైం, జనవరి 22, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రి క్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ప్రిమిలినరీ రాత పరీక్షల్లో ఎలాంటి సంఘటనలు చోటుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. 33 కేంద్రాల్లో 17,331 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో హాజరై పరీక్షలు రాశారు. జిల్లాల్లో 33 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాశారు. కేంద్రాల వద్ద పటిష్టపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్రాలను క్షేత్రస్థాయిలో పోలీస్ అధికారుల పర్యవేక్షణ చేశారు. మాల్‌ప్రాక్టిస్, కాఫీయింగ్ తదితర అక్రమాలకు తావులేకుండా పకడ్బందిగా నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థులు నిర్ణియిత సమయానికి అభ్యర్థులు పరీక్ష కేం ద్రాలకు చేరుకున్నారు. మహిళలు, విద్యార్థులు కలిసి 1092 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ప్రతిసెంటర్‌కు 10 మంది పోలీసులు, ఒక ఎస్ఐని నియమించారు. సిఐలు, డిఎస్పీస్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రామకృష్ణ డిగ్రీ, అండ్ పిజి అటానమస్ కళాశాలలతో పాటు కొన్ని కొన్ని కళాశాలల్లో, పాఠశాలల్లో జిల్లా ఎస్పీ పర్యటించి అకస్మిక తనిఖీలు చేశారు. ఏదిఏమైనా పోలీస్ నియామక పరీక్షలు ప్రశాంతవాతావరణంలో జరిగాయి.

# కానిస్టేబుల్ రాత పరీక్ష కేంద్రాల తనిఖీ..!

**కర్నూలు క్రైమ్,జనవరి,22,ప్రభాతవార్త ః** కాని స్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ నగరంలోని సుంకేశుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసఫ్ కళాశాల ఎ.క్యాంపు మాంటిస్సోరి స్కూల్ సిల్వర్ జూబ్లీ కళాశాల కెవి సుబ్బారెడ్డి కళాశాల పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 పరీక్ష కేంద్రాలలో 22 వేల630 మంది అభ్యర్థులు కాగా 21,421 పరీక్షకు హాజరయ్యారన్నారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.మాల్ ప్రాక్టిస్ లేకుండా గట్టి చర్యలు చేపట్టామన్నారు.జిల్లా ఎస్పి వెంట అడిషనల్ ఎస్పీ అడిష్మన్‌డి.ప్రసాద్ డిఎస్పీలు వెంకటరామయ్య యుగంధర్ బాబు శ్రీనివాసులు కెవి మహేష్ రాజ కుమార్ తదితరులు ఉన్నారు.



# ముంబైలో నూతన శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ప్రారంభం

- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన పీఠాధిపతి
- ప్రత్యేక పూజలు నిర్వహణ
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు






**మంత్రాలయం,జనవరి 22,ప్రభాతవార్త:** దేశ ఆర్థిక రాజధాని,మహారాష్ట్ర రాజధాని అయిన నవీ ముంబై పట్టణంలోని ఖార్ఘవ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీరాఘవేంద్రస్వామి మఠాన్ని మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆదివారం ప్రారంభించారు.అశేష భక్తుల మధ్య సుమారు రూ.12 కోట్లతో నిర్మించిన ఈ రాఘవేంద్రస్వామి మఠాన్ని శిలాఫలకం ఆవిష్కరించి, దీప ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మృత్తిక బృందావనంలో పూజలు నిర్వహించారు.బృందావనానికి మహా పంచామృతాభిషేకం,మంగళ హారతి తదితర పూజలు చేశారు.అశేష భక్తుల మధ్య మూల రాముల రథోత ్సవం చేశారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ,ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం పీఠాధిపతి తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ఈ పూజల్లో సిక్కు మతస్థులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,ఈఈ సురేష్ కోణాపూర్ తదితరులు పాల్గొన్నారు.

# కోసిగికి పట్టనున్న మహర్దశ..

**(తరువాయి)** ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేసారు..ఈ పథకం ద్వారా కోసిగి ప్రాంతంలోని నాకన్న చెరువు నింపి, అక్కడి నుండి నేలకోసిగి, పెండేకల్లు పొలాలకు సంబంధించి 2వేల 8 వందల ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు..

**భూగేని చెరువు..మంచినీటితో తీరెను కరువు:**
మేజరు గ్రామమైన కోసిగిలో సుమారు 40వేల జనాభను కలిగి ఉంది..ఈ జనాభకు సంబందించి మంచినీరు అందేంచేందుకు ఎన్ని బోర్లు వేసినా నీరు సరిపడేవిధంగా లేవు.. దీంతో ఈ విషయాన్ని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి దృష్టికి కోసిగి నాయకులు తీసుకెళ్లారు.. అంతేకాక ఎంఎల్ఎ తనయుడు ధరణీధర్‌రెడ్డి అప్పట్లోను కోసిగికి తాగునీరు అందిస్తానని హామి ఇవ్వడం జరిగింది.. ఇక మంచినీరు అందించే విధంగా ఎంఎల్ఎ చొరవ తీసుకుని గ్రామ సమీపంలో ఉన్న భూగేని చెరువును సమ్మర్ స్టోరేజ్(ఎస్ఎస్) ట్యాంక్‌గా గుర్తించారు.. ఇన్నాళ్లు నీరు లేక ఒట్టిపోయి ముళ్లపొదలతో, చెత్తాచెదారంతో నిండియున్న భూగేని చెరువుకు ఇక మహర్ధశ పట్టనుంది..ఈ చెరువును ఎస్ఎస్ ట్యాంక్‌గా మార్చి రూ.38 లక్షలతో మరమ్మత్తులు చేపట్టి కరువు తీరేలా శుద్దనీటిని నింపేలా చర్యలు తీసుకున్నారు.. ఇందులో భాగంగా ఆదివారం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మహంతేష్‌లతో కలసి భూగేని చెరువులో ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజను నిర్వహించారు.. ఇక్కడేనే శుద్ద యంత్రాలను ఏర్పాటు చేసి కోసిగికి మంచినీరు సరఫరా చేయనున్నారు..ఇందుకు సంబందించి ఈ పనులు 9 నెలల్లోపు పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చేయలని ఆదేశించారు..దీంతో భూగేని చెరువు ద్వారా కోసిగి ప్రజలకు మంచినీటి కరువు తీరనుంది.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, బెట్టన్నగౌడ్, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ, హాజీ ఉస్మాన్, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, సంజిపోగు రాజేష్, దొడ్డి నరసన్న, కెయినరసింహులు, పందికోన నాగేష్, హోళగుంద కోసిగయ్య, ఉత్తమరైతు సీపీ ఈరన్న, జంపాపురం బసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## డిప్యూటీ సిఎం అమ్జాద్ భాషాను కలిసిన హోళగుంద వైసిపి నాయకులు

**హోళగుంద, జనవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుందలో ముస్లింల స్మశాన వాటిక మరియు కాంపౌండ్ వాల్,డ్రైనేజీని నిర్మించుటకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు,నారాయణ స్వామిల సహకారంతో మండల వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసాలు డిప్యూటీ సిఎం అమ్జాద్ భాషాను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోళగుంద మండలంలోని ముస్లింల స్మశాన వాటిక, కాంపౌండ్ వాల్,డ్రైనేజీని నిర్మించాలని,ముస్లిం మైనార్టీ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సిఎం అమ్జాద్ భాషాను కలిసినట్లు తెలిపారు. ఇందుకు డిప్యూటీ సిఎం అమ్జాద్ భాషా అనుకూలంగా స్పందించి ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సొదీ భాషా,మౌలానా అబీబుల్లా,ఎల్లార్తి యువ నాయకుడు దర్గప్ప,ఈరన్న,వార్డు మెంబర్ హమీద్, జబ్బార్ సాబ్,హనీస్,ఫాజిల్,భాషా,అమీన్,విలేకరి భాషా,షఫీ,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత... ఒకరు అరెస్ట్

**ఆదోనిటౌన్, జనవరి22, ప్రభాతవార్త ;** ఆదోని సెబ్ అధికారులు ఆదివారం జరిపిన దాడుల్లో ఆదోని పట్టణంలోని అరుణ్‌జ్యోతి నగర్ వద్ద బి.లోకేశ్వరి అనే మహిళ కర్ణాటక మద్యం ప్యాకెట్లు విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. ఆమె వద్ద నుంచి 140 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆదోని ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన కామ్రేడ్ నరసింహయ్య మృతి భాదాకరం

**ఆదోని రూరల్,జనవరి 22,ప్రభాతవార్త :** కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన కామ్రేడ్ నరసింహయ్య అకాల మరణం చాలా భాదాకరమని అమరవీరుల స్మారక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రమణారెడ్డి అన్నారు. సిపిఐఎంఎల్ జనశక్తి రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ ధణాపురం నరసింహయ్య మరణించడంతో ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ నరసింహయ్య అంత్యక్రియలు నేడు ఉదయం 11గంటలకు ధణాపురం గ్రామంలో జరుగుతాయన్నారు. ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,విప్లవ ప్రేమికులు,కామ్రేడ్ నరసింహయ్య సహచరులు,సన్నిహితులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ నరసింహయ్య 1978 దశకం నుండి ఆదోనిలో ఏటిఆర్ మిల్లు కార్మికునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించాడన్నారు. తన ఊపిరి వదిలే వరకు కూడా విప్లవ పార్టీల ఐక్యత కోసం తపిస్తూనే మొన్న హైదరాబాద్‌లో జరిగిన పిడిఎస్‌యు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న అందరితో విప్లవ పార్టీల ఐక్యత గురించి చాలా ఆవేదనతో మాట్లాడిన కామ్రేడ్ నరసింహయ్య ఆదివారం వేకువజామున గుండెపోటుతో మరణించడం ప్రజా ఉద్యమానికి తీరనిలోటన్నారు.

## పూర్వ విద్యార్థికి సన్మానం

**పత్తికొండ,జనవరి 22,ప్రభాతవార్త :** ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వర్ణోత్స వాలు విజయవంతం అయిన సందర్బంగా ఆదివారం పూర్వ విద్యార్థులందరు కలిసి స్వర్ణోత్స వాలు జరిగిన విధానం నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా అందరు కలిసి పూర్వ విద్యార్థి అయిన బి సోమన్నకి శాలువా,పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు,మధుభూషణ,కళ్యాణ,నజీర్, వీరేశప్ప,సాయిబాబా తదితరులున్నారు.

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఎన్నుకోండి

**తుగ్గలి,జనవరి 22,ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ఎన్నుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ విధానాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలను పంచుతూ టిడిపి టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామాన్య ప్రజల బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో ఉద్యోగులు,కార్మికులు అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. వైసిపి దుష్ట పాలనకు ఉద్యోగుల జీవితాలు బలవుతున్నాయని విమర్శించారు. దాదాపు నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని,రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లింగనేని దొడ్డి టిడిపి నాయకులు తలారి రాముడు,తలారి చెన్నకేశన్న,వడ్డే సుంకన్న,క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాప్‌యాదవ్,రాంపల్లి రామనాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా మండల జడ్‌పిటిసి కిట్టు జన్మదిన వేడుకలు

**దేవనకొండ,జనవరి 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక గెస్ట్‌హౌస్‌లో దేవనకొండ మండల జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు) జన్మదిన వేడుకలు నాయకులు,కార్యకర్తలు, అభిమానుల మద్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జడ్‌పిటిసి కిట్టు జన్మదినం సందర్బంగా నాయకులు,కార్యకర్తలు పూలమాలలు,శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కోకన్వీనర్ కబీర్‌దాస్,వైసిపి మండల గౌరవ అధ్యక్షులు యూసుఫ్ భాష, దేవనకొండ సచివాలయ కన్వీనర్-2 వడ్డే శ్రీనివాసులు,కందనాతి రంగన్న, చిట్టెం నాగేష్,మద్దిలేటి,పెనుమద రామాంజనేయులు,ఉప్పరి నరసప్ప,ఈరన్న, కప్పట్రాళ్ల రాము,బండగట్టు బజారి,నెల్లిబండ సర్పంచ్‌కుమారుడు శ్రీరాములు,మల్లి,గోపాల్,రంజాన్,సురేష్, బలరాం,నరసింహ,సంజీవ, వెంకటస్వామి,హంపయ్య, పల్లెదొడ్డి లక్ష్మీనారాయణ,శీనివాసులు,దుబ్బన్న,వెంకట రాముడు,కార్యకర్తలు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో పామయ్యతాత తిరుణాల మహోత్సవం

**వెల్దుర్తి,జనవరి22,ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పామయ్యతాత తిరుణాల సందర్బంగా భక్తులు వేకువ జామున నుంచే స్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.గ్రామపెద్దలందరు కుటుంబసమేతంగా హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ యన్.సునీతమధుసూధన్‌రెడ్డి కుటుంబసమేతంగా హాజరై స్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

## ఆటోరంగ్గ కార్మికులకు శాపంగా మారిన జీఓ 21ని రద్దు చేయాలి

**దేవనకొండ,జనవరి 22,ప్రభాతవార్త :** ఆటోరంగ కార్మికులకు శాపంగా మారిన జీఓ నంబర్ 21ని తక్షణమే రద్దు చేయాలని ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏపి ఆటోడ్రైవర్స్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆద్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ అధ్యక్షతన టర్నింగ్ ఏఐటియుసి కార్యాలయం నందు ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెండింగ్‌లో ఉన్న పోలీస్ ఈ చలానాలు రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతుల రోడ్లను పక్కాగా వేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని తెలిపారు. పెంచిన డీజిల్,పెట్రోల్,గ్యాస్, విద్యుత్,ఇంటి,చెత్త పన్నులు రద్దు చేసి ఆటోడ్రైవర్ల కుటుంబ సభ్యులకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు,ఏఐటియుసి,ఆటో యూనియన్ మండల నాయకులు దస్తగిరి,చిన్న,ఉస్మాన్,రామ్,లక్ష్మణ్,బడేసాహెబ్,రాఘవేంద్ర,శ్రీ రంగడు,ఆటో శంకర్ తదితరులున్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :** ఆటో రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కుంకనూరు టర్నింగ్ నందు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా చిన్న,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉస్మాన్,ప్రధాన కార్యదర్శిగా రామ్‌లక్ష్మణ్,సహాయ కార్యదర్శులుగా లక్ష్మణస్వామి,మేకల దస్తగిరి,రామస్వామి, ఉపాధ్యక్షులుగా వీరేష్,వెంకటేష్,బ్రహ్మ,కోశాధికారిగా రాఘవేంద్రలతో పాటు 23మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు ఎం నరసారావులు తెలిపారు.

## చర్చిల అభివృద్ధికి కృషిచేస్తా

**- క్రైస్తవులందరు ఐక్యమత్యంగా ముందుకెళ్లాలి**
**- రాయలసీమ డయాస్ సిఎస్ఐ చర్చిల చైర్మన్ రెవరెండ్ డాక్టర్ పి వరప్రసాద్**

**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త :** చర్చిల అభివృద్ధికి కృషిచేస్తానని రాయలసీమ డయాస్ సిఎస్ఐ చర్చిల చైర్మన్ రెవరెండ్ డాక్టర్ పి ఐసాక్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణానికి విచ్చేసిన ఆయనకు స్థానిక సిఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ దేవదానం,సంఘం సభ్యులు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. పట్టణంలో ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. చర్చి ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్, క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శిలాఫలకాలను ప్రారంభోత్స వం చేశారు. అలాగే రక్షణ పొందిన వారికి బాపిస్టు ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆరాధన కార్యక్రమంలో రెవరెండ్ వరప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ బిషప్‌గా భాద్యతలు చేపట్టిన తర్వాత సిఎస్ఐ చర్చిల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్రైస్తవులందరు ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. ప్రేమ,దయ కలిగి ఉన్నప్పుడే మనుషులకు నమ్మకం,విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ సతీమణి భారతి,రాయలసీమ డయాస్ ట్రెజరర్ మేరీ సుకుమార్,సంఘం కార్యదర్శి దేవదానం,సలహాదారు యేసురత్నం, ఎమ్మిగనూరు,గుత్తి,హత్తిబెళగల్,హాలహర్వి,ఎరిగేరి సిఎస్ఐ చర్చిల పాస్టర్లు సాల్‌మాన్,లలితమ్మ,చినబాబు,బెనుహర్ బాబు,పాల్‌రాజు, మోహన్‌బాబు,సంఘం పెద్దలు జాన్,రాజన్న,విజయ్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదోని సంఘం సభ్యులు సునీల్ రాజ్‌కుమార్,ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ,తాలుక నాయకులు రామాంజినేయులు, ఎల్లప్ప,గోవిందు,వినోద్‌లు బిషప్‌ను ఘనంగా సన్మానించారు.

## మాలమల్లేశ్వరుడి సన్నిధిలో పోటెత్తిన భక్తులు

**హొళగుంద,జనవరి 22,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పంపాస్వామి,మహేష్ స్వాములు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం, బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,చిన్నపిల్లవాడు ఆడుతూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అంబాభవానీ ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎంపీ

**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ఫారెస్ట్ లైన్‌లో అంబాభవానీ దేవాలయంలో పాండురంగ శతజయంతి సందర్బంగా ఉత్స వాలను నిర్వహించారు. దేవాలయ కమిటీ పిలుపుమేరకు దేవాలయాన్ని సందర్శించి పాండురంగ స్వామి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీ బుట్టా రేణక పాల్గొన్నారు. పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉత్స వాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.



## పోగొట్టుకున్న బ్యాగులను అప్పగించిన ఆర్‌పీఎఫ్ పోలీసులు

**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త ;** ప్రయాణికులు పోగొట్టుకున్న బ్యాగులను బాధితా ప్రయాణికులకు ఆర్‌పీఎఫ్ పోలీసులు ఆదివారం అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 22వ తేదీన ఉదయం 6;30 గంటలకు రైలు నంబర్12163 చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో ఇద్దరు ప్రయాణికులు తమ యొక్క లగేజీ బ్యాగులు ఒకేవిధంగా ఉన్నందున ఒక వ్యక్తి రాజ్ తాయప్ప, కళ్యాణ్ కోచ్ నంబర్ 06, బెర్త్ 61లో కూర్చొని క్రిష్ణ ఆర్ఎస్‌లో శ్రేయన్స్‌లు యొక్క బ్యాగు తీసుకొని దిగారు. శ్రేయన్స్ అనే అతను రాజతాయప్ప యొక్క బ్యాగు తీసుకుని ఆదోని ఆర్‌లో దిగి ఆదోని రైల్వే పోలీసు వారికి తెలియజేశారు. వెంటనే జీఆర్‌పీ మరియు ఆర్‌పీఎఫ్ సిబ్బంది రాయచూరు ఆర్‌పీఎఫ్ వారిని మరియు సదరు రాజ్‌తాయప్పను కాంటాక్ట్ అయ్యి ఆదోని ఆర్‌పీఎస్‌కు పిలిపించి విచారించారు. ఇరువురి బ్యాగులను అందరి సమక్షంలో వీడియో తీస్తూ పరిశీలించగా సదరు రాజతాయప్ప బ్యాగులో ఒక తులం బంగారం, నల్లపూసల చైన్, ఒక జత బంగారు కమ్మలు, ఇతర దుస్తులు అన్ని సక్రమంగా ఉన్నాయి. మరియు సదరు శ్రేయన్స్ బ్యాగులో రూ.4 వేలు నగదు, విలువైన చీరలు, ఇతర దుస్తులు అన్ని సక్రమంగా ఉన్నాయి. ఆర్‌పీఎస్ఐ రామస్వామి, ఆర్‌పీహెచ్‌సీ సాయి, ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ లక్ష్మన్న సమక్షంలో వారివారి బ్యాగులను అందజేశారు.

## అరియర్స్ బిల్లులు మంజూరు చేయాలి

**ఆదోనిటౌన్, జనవరి22, ప్రభాతవార్త ;** మున్సిపల్ ఉపాధ్యాయులకు వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్, ఇతర అరియర్స్ బిల్లులు మూడు నెలలుగా నిలిచిపోయాని, వెంటనే మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎంటీఎఫ్ పట్టణ కార్యదర్శి కోటన్న, నాయకులు అనిల్‌కుమార్, దస్తగిరి, బసవరాజు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆదోనిలోని మున్సిపల్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ వివరాలు తెలియకపోవడంతో వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ పే, ఇతర అరియర్స్ బిల్లులు మూడు నెలలుగా నిలిచిపోయాయన్నారు. అధికారులకు కేడర్స్ స్ట్రెంత్ వివరాలను అడిగినా కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఆందోళన చేపట్టకముందే అధికారులు సమన్వయంతో వ్యవహరించి వివరాలు తెలిఎయజేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రమౌళి, ప్రతాప్‌రెడ్డి, సురేష్‌కుమార్, నూర్ హుల్ హక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయం అందించి ప్రాణాలు కాపాడుదాం

**ఆదోనిటౌన్, జనవరి22, ప్రభాతవార్త ;** జాతీయ రహదారి భద్రతా వారోత్స వాల్లో భాగంగా 5వ రోజు ఆదివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రమాదం జరిగిన బాధితులకు సాయం అందించి ప్రాణాలు కాపాడుదాం అనే అంశంపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అధికారులు, డాక్టర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. గుడ్ సమరిటన్ (మంచి సమరయుడు) కార్యక్రమం ద్వారా ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినా బాధితులకు సాయం అందించేందుకు జరిగిన గంటలోపే వారికి సరైన వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. అలాగే క్షతగాత్రులకు నిస్వార్థంగా, స్వచ్ఛందంగా సాయం అందించి దగ్గరలోని ఆస్పత్రిలో చేర్పిస్తే వారిని ఏ పోలీసు అధికారులు కూడా ప్రశ్నిస్తారన్న భయం పెట్టుకోవద్దన్నారు. రోడ్డు ప్రమాదంలో బాధితులను రక్షించిన వారిపై ఎటువంటి సివిల్, క్రిమినల్ కేసులు ఉండవని సూచించారు. క్షతగాత్రులను కాపాడిన వారి వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలన్న నిబంధన అంటూ ఏమీ లేదన్నారు. ఆస్పత్రి వద్ద నిరీక్షించాల్సినం అవరం లేదన్నారు. అలాగే ఎటువంటి ఆస్పత్రి బిల్, మందులు ఇతర ఖర్చులు చెల్లించాల్సిన అవసరం కూడా లేదన్నారు. బాధితులను కాపాడిన వారిని పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రహదారుల్లో క్షతగాత్రులను వారికి సాయం అందించి ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆస్పత్రి వద్ద స్థానికులకు, రోగులకు వారి కుటుంబ సభ్యులకు ఎంవీఐ అధికారులు అవగాహన కల్పించారు.

## జగనన్న జనవరి వచ్చింది..జాబ్ క్యాలెండర్ ఎక్కడా

**- టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య**

**బేతంచెర్ల,జనవరి22,ప్రభాతవార్త:** అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక జనవరి వచ్చినా జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తడంలేదని టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ముద్దవరం గ్రామంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులందరికి ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి న్యాయం చేస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలైనా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించిందిలేదన్నారు.డిగ్రీలు,పీజీలు చదివిన యువతకు గతంలో నిరుద్యోగ భృతి ఇచ్చేవారని ప్రస్తుత సైకో సీఎం దానిని కూడా రద్దుచేసి నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నరన్నారు.ఇంటర్మీడియేట్ కూడా పాస్‌కాని వ్యక్తులను సలహాదారులుగా పెట్టుకుని లక్షల జీతాలు ఇస్తున్న సైకో పాలనను నిరుద్యోగులు గమనిస్తున్నారని ఎన్నికలు వస్తే వైఎస్సార్‌సీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల్ల నాయుడు,బేతంచెర్ల పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఉన్నం సుధాకర్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు భీమారెడ్డి,బుగ్గానిపల్లె రమేష్,పలువురు నాయకులు,కార్యకర్తలు,కౌన్సిలర్లు రామాంజనేయులు,రామగోపాల్, నంద్యాల మధు,బీసీసెల్ పట్టణ అధ్యక్షులు టైలర్ రాముడు,చింతకాలయ విజయ్‌కుమార్,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు బాసటగా నిలుస్తాయా ప్రభుత్వాలు

**- విధి నిర్వహణలో మృతి చెందుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు దిక్కెవ్వరు**
**- పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలి - ఏపీకో సేవా రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి**

**కల్లూరు,జనవరి22,ప్రభాతవార్త:** రెగ్యులర్ ఉద్యోగులు చేసేవారి కల నెరవేరకనే కాంట్రాక్ట్ పారా మెడికల్ సిబ్బంది విధి నిర్వహణలో అసువులు బాస్తున్నారని విధి నిర్వహణలో మృతి చెందుతున్న ఉద్యోగుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెగ్యులర్ చేయాలని ఏపీకో సేవా రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి కోరారు.ఈ మేరకు ఆదివారం నగరంలోని సమాచారశాఖ భవన్ నందు ఏపీకో సేవా ఆధ్వర్యంలో పాత్రికేయులతో ఆవేదన చెందారు.ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి,అధ్యక్షుడు లంక మణికాంత్,కోశాధికారి ఎస్.రమేష్‌లు మాట్లాడారు.కర్నూలు జిల్లా ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ హెడ్ అసిస్టెంట్ అయిన ఆర్.వి.ప్రసన్నశాస్త్రి ఆకస్మికంగా మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ఏపీకో సేవా రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి,అధ్యక్షులు లంక మణికాంత్,కోశాధికారి ఎస్.రమేష్‌లు కర్నూలు కమిటీ బృందంతో కలిసి పరామర్శించడం జరిగిందన్నారు.వారి కుటుంబం దీనస్థితిలో ఉండడం బాధాకరమని వారు ఆవేదన చెందారు.వారి పట్ల ప్రభుత్వం సహకారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు విరాళాలు సేకరణలో సహకరించడం పై ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా వైద్య ఆరోగ్యశాఖలో 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు,అసిస్టెంట్లు,ల్యాబ్ టెక్నిషియన్లు, ఫార్మాపట్టెలు,ఏపీఏ తదితర సిబ్బంది వారి ఉద్యోగం రెగ్యులర్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా ఒక్కొక్కరుగా అసువులుభాస్తున్న తరుణంలో ఉద్యోగ భద్రత కొరకై ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందన్నారు.కాని విన్నపాలు విన్నారుకాని కాంట్రాక్ట్ పారా మెడికల్ ఉద్యోగులు రెగ్యులర్ కల కలలుగానే మిగిలిపోయిందని ఆవేదన చెందారు.తక్షణమే ప్రభుత్వం వారి విధి నిర్వహణలో భాగంగా పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని,రెగ్యులర్ ఉద్యోగులు చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు కమిటీ బృందం కరుణానిధి, ప్రభాకర్,సుభాష్ బాబు,నాగన్న,సుభాష్,గుంతకల్ సుధాకర్,జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

## తప్పేట కళాకారులను ఆదుకోండి

**నంద్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:** తప్పేట కళాకారులను ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్) ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. ఈసందర్బంగా కళాకారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో రవిరాజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని తప్పెట కళాకారులను ఆదుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. నంద్యాల పట్టణంలో అంతరించి పోతున్న దప్పు కళను మళ్లి పురుడు పోసుకునేవిధంగా అదుకుంటే కళాకారులు తయారవుతారన్నారు. 40 సంవత్సరాలు దాటిన కళాకారులకు పింఛన్లు, డప్పు విద్యను అభ్యసించిన కళాకారులకు డప్పులు అందజేయాలని ఆయన కోరారు.ఎంతోమంది కళాకారులకు సొంత ఇల్లులేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఇళ్ళస్థలాలతో పాటు పెన్షనుల అందజేసి అదుకోవాలని రవిరాజ్ కోరారు.

## జాతీయ రహదారి భద్రత వార్షికోత్సవాలు హాల్లో సమీక్ష..

**కర్నూలు క్రైమ్,జనవరి,22,ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ధన్వంతరి హాల్లో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత వార్షికోత్సవానికి వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణాశాఖ జాతీయ రహదారి భద్రతా వారోత్స వాలు 2023 ద్వారా ఈ నెల 18 జనవరి 2023 నుండి 24 జనవరి 2023 వరకు స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమంను నిర్వహిస్తామని తెలిపారు.రోడ్డు ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్)లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందించితే వారి ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు.గుడ్ మారిన్ రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా స్వచ్ఛందంగా సహాయం అందించి దగ్గరలోని హాస్పిటల్స్ కు చేర్చేవారు..రోడ్డు ప్రమాదంలో ఎవరైనా గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స అందించడానికి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.ఇలా చేయడం వలన డెత్ రేటు తగ్గుతుందని మనం ఒకరికి సహాయం చేసినట్లు వారైతే మని అని తెలియజేశారు.మీరు ఎవరైనా పేషెంట్‌కి హాస్పిటల్‌కి తీసుకొని వస్తే ఎటువంటి హాస్పిటల్ బిల్లులు మరియు మందులు ఖర్చులు చెల్లించనవసరం లేదు మీరు వారికి సహాయం చేసి వారి ప్రాణాలు కాపాడిన వారైతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటి ట్రాన్స్పోర్ట్ కరమిషనర్ కంతేటి శ్రీదర్ కర్నూలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ కర్నూలు ఆర్టివో రమేష్ మరిము హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ శివబాల నగాంజన్ కిరణ్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వృషభరాజముల బండలాగు పోటీలు

**కోడుమూరు,జనవరి 22, ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాలను పురస్కరించుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 6,7వ తేదిలలో రాష్ట్ర స్థాయి వృషభరాజముల ఎద్దుల పోటీలను నిర్వహించేందుకు సర్వం సిద్దం చేశారు. ఈ పోటీలను దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. పోటీలను టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిచే ప్రారంభిస్తున్నట్లు భూమాత రైతు సంఘం నాయకులు తెలిపారు. పోటీలను రెండు విభాగాలలో నిర్వహిస్తున్నట్లు మొదటి రోజు పాలపళ్ల సైజు ఎద్దులకు , మరోసటి రోజు న్యూకెటగిరి (సేద్యపు ఎద్దులు) కింద బండలాగు పోటీలను నిర్వహించనున్నారు. పాలపళ్ల సైజు ఎద్దుల పోటీలలో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి కింద టీడీపీ యూత్ లీడర్ కోట్ల కౌశిక్‌రెడ్డి రూ.50వేలు అందించనున్నారు. అలాగే రెండ స్థానంలో వచ్చిన వృషభరాజములకు స్థానిక శ్రీవెంకటేశ్వర ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి రూ.40వేలు, తృతీయ బహుమతిని చనుగొండ్ల గ్రామానికి చెందిన గుంతకంటి మల్లారెడ్డి (ఇన్‌ఫ్రాస్టక్చర్) రూ.30వేలు,నాల్గవ స్థానంలో వచ్చిన వృషభరాజములకు కోడుమూరుకు చెందిన నల్లబోలు భాస్కరరెడ్డి రూ.20వేలు, ఐదవ స్థానంలో వచ్చిన వాటికి క్రిష్ణాపురం గ్రామానికి చెందిన కర్ణాకర్‌రెడ్డి రూ.10వేలు అందించనున్నారు. అదే విధంగా వచ్చే నెల 7వ తేదిన న్యూకెటగిరికి సంబంధించిన వృషభరాజములకు నిర్వహించే బండలాగు పోటీలలో గెలుపొందిన వాటికి కూడా నగదు ప్రొత్సాహకాలను అందజేయనున్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంను గొలుపొందిన వృషభరాజము లకు టీడీపీ యూత్ లీడర్ కోట్ల రాఘవేంద్రరెడ్డి రూ.60వేలను అందించనున్నారు. అలాగే రెండవ స్థానంలో గెలుపొందిన ఎద్దుల జతకు టీడీపీ నాయకులు కె.హేమాద్రిరెడ్డి రూ.50వేలు,మూడవ స్థానంలో గెలుపొందిన వాటికి వైఎంఆర్ కన్‌స్ట్రక్షన్ మహేశ్వరరెడ్డి, నాల్గవ స్థానంలో గెలుపొందిన వాటికి కోడుమూరు మాజీ సర్పంచ్ సి.బి లత,టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్‌లు రూ.30వేలు,ఐదవ స్థానంలో గెలుపొందిన వృషభరాజములకు డాక్టర్ జె.చంద్రమౌళీ రూ.20వేలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది పోటీలను ప్రత్యేక ఆకర్శన నిల్చే విధంగా పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలలో ముందుగా నిర్వహించే పాల పళ్ల సైజులో పాల్గొనే ఎద్దులకు 15 నిమిషాలు సమయం నిర్ణయించామని, ఈ పోటీలలో తలపడే ఎద్దులకు బండ సైజు 12 ఘ.. అడుగులు నిర్ణయించామన్నారు. అదే విధంగా న్యూకెటగిరి ఎద్దులలకు 20 నిమిషాలు సమయం కెటాయించామని, ఈ పోటీలలో తలపడే ఎద్దులకు 17.. అడుగుల బండను వినియోగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వృషభరాజముల బండలాగు పోటీలకు వచ్చే వారికి భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

## కుటీర నిర్మాణ పథకానికి విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి22,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో భక్తుల వసతి సౌకర్యార్థం దేవస్థానం కుటీర నిర్మాణం పథకం క్రింద దేవస్థానం నిర్మిస్తున్న గణేష్ సదనములోని రెండవ అంతస్తు నందు ఒక గది(2వ అంతస్తు బ్లాక్-సి,డీలక్స్) నిర్మాణానికి ఆదివారంనాడు హైదరబాద్,ముషిరాబాద్‌కు చెందిన కె.ఎస్.నాగభూషణం సంబంధించిన విరాళము మొత్తము రూ.10,00,000/-ల చెక్కును సహయ కమీషనర్ హెచ్.జి.వెంకటేష్‌కు ఈ సందర్భంగా వారికి స్వామివారి శేషవస్త్రం,ప్రసాదాలు అందజేసారు.

## యువత సమాజంలో వారి కాళ్ళపై వారు నిబడగలిగేస్థాయి అవసరం

**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త:** దేశం ఎదుర్కొంటున్న ప్రముఖ సవాళ్ళను ఎదిరించి సమాజంలో అవసరంలో ఉన్న వారిని ఆదుకొని వారి కాళ్ళపై వారు నిలబడేస్థాయిలో యువతను తీర్చిదిద్దడంలో సంఘమిత్ర సేవా సమితి గొప్పదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త వడ్డె విజయసారథి పేర్కొన్నారు. ఆదివారం సంఘమిత్ర అధ్యక్షులు కర్నాటి నాగసుబ్బా రెడ్డి, కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రథమనందిలోని వైయస్ఆర్ కళ్యాణమండపంలో 29వ వార్షికోత్సవం జరిగింది. వచ్చిన అహుతులు భరతమాత పటానికి మాలార్పణ గావించి సభా కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. గత 29 సంవత్సరాలుగా సంఘమిత్ర సేవా సమితి చేపట్టిన వివిధ కార్యక్రమాల ఛాయచిత్రాలను తిలకించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సమితికి అర్థికంగా, హార్థికంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తు వచ్చిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన వాటిని తిలికించి ఆనందపడ్డారు.యోగ, పిరమిడ్స్, దప్పు, వాయిద్యాలు, కోలాటం, నృత్యం మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, డా.ఉదయ శంకర్, డా.గెలివి సహదేవుడు, డా.భార్గవర్ధన్‌రెడ్డి, డా.సత్యశివ సుందరి,శివశంకర్‌రెడ్డి,చిరంజీవిరెడ్డి, డా.బుద్దా శ్రీకాంత్‌రెడ్డి, మేడా మురళీధర్, డా.ఇంటి అదినారయణ, ప్రచార్ ప్రముఖ్‌చింతలపల్లె వాసు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

**వగరూరు(మంత్రాలయం,జనవరి 22,ప్రభాతవార్త:**

ప్రభుత్వం నిర్మిస్తున్న గృహాలకు రూ.1.80 లక్షలకు బదులుగా రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో నిర్మిస్తున్న జగనన్నకాలనీ గృహ నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో గృహ నిర్మానాలు పూర్తి కావడం లేదని చెప్పారు. తద్వారా గృహ నిర్మాణాలు వివిధ దశల నిర్మానాలలో ఆగిపోయాయ న్నారు. కాబట్టి ప్రభుత్వం లబ్దిదారులకు అధికంగా నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కర్యాదర్శి లక్ష్మణ్ణ నాయక్,మహమ్మద్ హనీఫ్,మాబుసేని,మల్లికార్జున గౌడ్,అబ్దుల్ ఘని,ఖాదర్ భాషా పాల్గొన్నారు.

## ఈనెల 26 నుంచి భద్రావతి కళ్యాణ మహోత్సవం

**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని పద్మశాలీయ సంఘం అధ్వర్యంలో సంజీవనగర్‌లో వెలిసిన శ్రీభద్రావతీ సమేత భావ నారాయణస్వామి కళ్యాణమహోత్స వాలు ఈనెల 26 నుంచి 29 వరకు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. 26న ఉదయం 8గంటలకు స్వామివారికి విశేష అభిషేకం, అనంతరం గుడిపాటి గడ్డలో వెలసిన ఇంటి అడపడుచు పద్మావతీదేవి అమ్మవారికి చీరసారే శ్రీవేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. సాయంకాలం 6 గంటలకు శ్రీభవానీ సమేత భావనందీశ్వరస్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన జరుగును. 27న శ్రీవిష్ణు సహస్రనామ సహిత పారాయణం, మహిళలచే శ్రీలలిత సహస్రనామ కుంకుమార్చన జరుగును, 28న రథసప్తమి సందర్భంగా శ్రీపద్మావతీసమేత భావనారాయణస్వామి కళ్యాణమహోత్సవం జరుగును అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 29న వసంతోత్సవం, ఉంజలసేవతో కార్యక్రమం జరుగును భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈసందర్బంగా క్యాలెండర్‌ను విడుదల చేశారు.

## రాష్ట్ర ప్రజల సమస్యలు వినడానికి యువగళం

**మద్దికెర,జనవరి 22,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజల సమస్యలు వినడానికి యువగళం పాదయాత్ర అని టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గద్దం రామాంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కుప్పం నుండి ఇచ్చాపురం వరకు యువగళం పాదయాత్ర ఎన్‌టిఆర్ ఆశయాలను చంద్రబాబు ఆలోచనలను ప్రజల్లోకి తీసుకుపోతున్న తరుణంలో వైసిపి ప్రభుత్వం సోషల్ మీడియాలో విషం చిమ్మడం మరియు పాదయాత్రకు ఇంతవరకు కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ నెల 27న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 4వేల కిలోమీటర్లు,400రోజులు పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. టిడిపి హయాంలో వైఎస్ జగన్‌కు,వైఎస్ షర్మిలకు పాదయాత్రకు అనుమతులు ఇచ్చి భద్రత కల్పించింది మర్చిపోయారా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తెచ్చిన జీఓ బ్రిటీష్ వారు తెచ్చి ఉంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా..ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేదా.. అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వేచ్ఛ స్వతంత్రపు హక్కును హరించివేస్తుందని ధ్వజమెత్తారు.

# పాదయాత్ర ఆపాలని చుస్తే బిసిల సత్తా చూపిస్తాం...

**- యువగళం జోలికి వస్తే ప్రభంజనం సృష్టిస్తాం...**
**- టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి**



**నంద్యాల విద్య, జనవరి 22, ప్రభాతవార్త:** మాజీ మంత్రి యువనాయకుడు నారా లోకేష్ ఈనెల 27న చేపట్టబోయే పాదయాత్రలో రాష్ట్రంలో ఉన్న బిసిలంతా తమ సమస్యలతో స్వాగతం పలికి పాదయాత్రలో ప్రభంజనం సృష్టిస్తామని ఆపాలని చుస్తే బిసి యువత, బిసి నాయకులు చుస్తు ఊరుకోమని టిడిపి పార్టీ బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిది బి గోవిందనాయుడు పేర్కొన్నారు. ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో బిసిలకు సబ్‌ప్లాన్ తీసుకువచ్చి రూ.34 వేల కోట్లు ఖర్చుచేశామని, బిసి కార్పొరేషన్, బిసి ఫెడరేషన్ల ద్వారా 7.50 లక్షల మందికి వ్యక్తిగత రుణాలు ఇచ్చామని, ఆదరణ పథకం కింద 4.50 లక్షల మందికి చేతివృత్తులకు సంబంధించి పరికరాలు అందజేశామని వీటితో పాటు విదేశీ విద్య, పెళ్లి కానుక, బిసి భవనాలు, ఉన్నత విద్య శిక్షణ, బిసి స్టడ్ సర్కిల్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో బిసిల ద్రోహిగా నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. మీరు, మీతండ్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి, మీ చెల్లెలు వైయస్ షర్మిల పాదయాత్ర చేసినప్పుడు అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీకు అనుమతి ఇచ్చి పోలీస్ రక్షన కల్పించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మీరు పాదయాత్ర చేసినప్పుడు ఈ నిబంధనలు పెడితే పులివెందుల దాటి బయటకు వచ్చేవారా అని ప్రశ్నించారు. ఏవరు ఎన్ని నిబంధనలు పెట్టినా లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుందని దీన్ని అపేశక్తి ఏవరికి లేదని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం 56 బిసి కుల కార్పొరేషన్లు, నిధులు, విధులు లేని పదవులు ఇచ్చారని ఆ పదవికాలాన్ని మరింత పొడిగించాలని విమర్శించారు. వైసీపీ రాజకీయ నిరుద్యోగులకు పునరావసం కల్పించడమే తప్పా బిసిలకు ఒరిగింది ఏమిలేదని ఆయన ఆరోపించారు. సమావేశంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కోసిగి విద్యార్థి ఎంపిక..



**కోసిగి, జనవరి 22, ప్రభాతవార్త :** అండర్-17 రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కోసిగి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన కె.సోహెబ్‌మాలిక్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ ఖలీల్ అహ్మద్ ఆదివారం విలేకర్లకు తెలిపారు.. కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సోహెబ్‌మాలిక్ అనే విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనపరచడం జరిగింది..దీంతో ఈ నెల 23వ తేది నుండి 25వ తేది వరకు అన్నమయ్య జిల్లా మదన పల్లిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు పీడీ ఖలీల్ అహ్మద్ తెలిపారు.. తమ పాఠశాల నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి సోహెబ్‌మాలిక్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.,.

# జగనన్న కాలనీల్లో ఇళ్లు పునాదులకే పరిమితం

**నందవరం, జనవరి 22, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడున్నరేళ్లయినా జగనన్న కాలనీల్లో ఇళ్లు పునాదులకే పరిమితమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వర్‌రెడ్డి, మండల కార్యదర్శి జింకల గిడ్డయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో జగనన్న కాలనీని వారు సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గృహాల నిర్మాణానికి రూ.1.80 లక్షలు కేటాయించారన్నారు. వీటిలో కేంద్రం 1.20 లక్షలు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.60 వేలు ఇస్తుందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం గృహనిర్మాణాలకు ఒకటిన్నర సెంటులో రూ.1.80 లక్షలు ఇస్తుందని గొప్పలు చెప్పుకోవడం చాల సిగ్గుచేటని ఆరోపించారు. గృహనిర్మాణానికి మొత్తం లబ్దిదారులకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే గృహనిర్మాణాలకు మూడు సెంట్ల స్థలం కేటాయించి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బుల్లెట్ రమేష్, శాఖ కార్యదర్శి బోయ తిప్పన్న, జి అర్జున్‌రెడ్డి,సోమేష్, ఉసేని, పింజరి ఖాజా ఉసేని, చాకలి నాగరాజు, చంద్రా, రాముడు, శ్రీను, గోవిందు తదితరులు ఉన్నారు.

# పోలీస్‌విదులకు అటంకం కల్గించిన వారిపై కేసునమోదు రిమాండ్

**పగిడ్యాల, జనవరి 22,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ప్రాతకోటలో పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించి విదులకు అటంకం కల్గించిన మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మెన్ పలుచాని జనార్ధనరెడ్డి, టిడిపి నాయకులు పలుచాని మహేశ్వరెడ్డిలను అదివారం ప్రాతకోటలో పోలీస్‌లు అరెస్టుచేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా నందికొట్కూరు పస్టుక్లాస్ మెజిస్ట్రేట్ రిమాండ్‌కు అదేశించినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మంత్రాలయం,జనవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన పెయింటర్ నాగరాజు(40) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.వివరాల మేరకు గ్రామానికి చెందిన నాగరాజు గత నాలుగు రోజుల క్రితం కర్ణాటకలోని గిల్లేస్గూరు క్యాంపు నుండి స్కూటర్‌పై వస్తుండగా మరో స్కూటర్ ఢీకొట్టింది.ఈ సంఘటనలో తీవ్ర గయాలపాలైన నాగరాజును మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.అయితే ఆసుపత్రిలో కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇంటి పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబంలో విషాధ ఛాయలు అలుము కున్నాయి. మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేశెట్టి శ్రీనుకు ఘన సన్మానం

**నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త:** వినుకొండలో జస్టీస్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి మెఘా చిత్రకళా ప్రదర్శనలో నందికొట్కూరు చిత్రకళారుడు దేశెట్టి శ్రీను వేసిన చిత్రాలు అకట్టుకున్నాయి. దేశెట్టి వేసిన అర్ధనారీశ్వరస్వామి, మైత్రి భంధంనాడు నేడు, మహాకవి శ్రీశ్రీగౌతమి బుద్ధుడు, స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహ్మారెడ్డి చిత్రాల గురించి గొప్పగా వర్ణించాడు. అత్యంత ప్రతిభ కనపరిచిన చిత్రకారుడుని పలువురు అభినందించారు.

# చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

**నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త:** చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, వృత్తిదారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక శ్రీనంది జూనియర్ కళాశాలలో జరిగిన రౌండ్ టేబుల్ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో 1.70 కోట్ల మంది చేతి వృత్తిదారులు తమ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం వీరి అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించకుండా మోసం చేస్తున్నదని వారు విమర్శించారు.56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలువృత్తుల నుండి చేతి వృత్తిఆరులను దూరం చేస్తూ కార్పోరేట్ శక్తులను ప్రోత్సాహిస్తున్నదని, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల వల్ల చేతి వృత్తులు అన్ని ధ్వంసం అవుతున్నాయని వారు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులను కూడా వృత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయడంలేదని, బిసి సబ్‌ప్లాన్ 35వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి వాటిని కూడా ఇతర సంక్షేమ పథకాలకు మళ్ళించి వృత్తిదారులకు అన్యాయం చేసిందని వారు తెలిపారు.నాయకులు కురుమూర్తి, పి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మీక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, వి.రఘురాంమూర్తి, ఎం.స్వాములు, రంగమ్మ, జయరాణి తదితరులు పాల్గొన్నారు.

# మాలపల్లిలో పల్లెనిద్ర చేసిన పోలీసులు

**మాలపల్లి(మంత్రాలయం).జనవరి 22,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామంలో పోలీసులు శనివారం రాత్రి పల్లెనిద్ర చేశారు.ఈ సందర్భంగా ఎ స్ఐ దండగాల కిరణ్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి నేరాలు ఉండడానికి వీలులేదన్నారు.గ్రామ ప్రజలు ఆన్‌లైన్ లోన్‌యాప్స్‌పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.మహిళల పట్ల అందరూ గౌరవంగా నడుచుకోవాలన్నారు.అక్రమ కర్ణాటక మద్యం,గుట్కా,మట్కా,పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.ఇంటి స్థలాలు,భూములపై ఎటువంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలన్నారు.

# తాలుక స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**ఆస్పరి,జనవరి 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యాటకల్లు గ్రామంలో ఈ నెల 24,25తేదీల్లో జరిగే శ్రీ సుంకులమ్మ అవ్వ ఊరు దేవర పురస్కరించుకుని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తాలుక స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ ఆదివారం తెలిపారు. ఈ ఊరు దేవర సందర్బంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో మొదటిస్ధానంలో నిలిచిన జట్టుకు రూ.8,016లు,రెండో బహుమతి రూ.6,016లు,మూడో బహుమతి రూ.3,016లు అందించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి గల జట్లు ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోపు తమ జట్ల పేర్లను ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్ 24న ప్రారంభమవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6281971243ను సంప్రదించాలన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్సింగ్,నర్సింగ్ అండ్ పారామెడికల్ ఉద్యోగులు పద్మజరెడ్డి,రామాంజనేయులు,అనురాధ,రాజేష్‌లు ఆదివారం మంత్రిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి గుమ్మనూరు జయరాంతో మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ నుండి కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా ఓర్సు రామసుబ్బయ్య కొనసాగింపు

**పాములపాడు టౌన్,జనవరి22,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా ఓర్సు రామసుబ్బయ్య పదవి కాలాన్ని రెండేళ్ల పొడగిస్తూ రాష్ట్రప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఆదివారం మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రవడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య మాట్లాడుతూ వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా కొనసాంచడంపై రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి,ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్‌కు,వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ దేవేళ్ళ రేవతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో 55బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లు,డైరక్టర్లుగా రాజకీయ ప్రాధన్యత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్‌జన్మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు.వడ్డెరుల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

# తెలుగుతమ్ముళ్లపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదు..!

:- వార్త కథనానికి కదిలిన తెదేపా నాయకులు
:- తెదేపా మైనార్టీ నాయకుడు సికిందర్‌పై దాడి తగదు
:- ఆదోని టిడిపి సీనియర్ నాయకులు



**ఆదోని,జనవరి 22,ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతినగర్ మాజీ కౌన్సిలర్ ఉమా భర్త తెదేపా సికిందర్ నాయకునిపైన వైసిపి మూకలు దాడి చేయడంపై విడివిడిగా పాల్గొని భాదితుడికి అండగా నిలబడిన ఇంచార్జ్ మీనాక్షినాయుడు,తెదేపా అసమ్మతి వర్గానికి చెందిన సూరం భాస్కర్‌రెడ్డి,ఆది కృష్ణమ్మ గుడిసె,మాన్వి దేవేంద్రప్ప,బసాపురం రామస్వామి ప్రభుత్వం,పోలీసులపై మండిపడ్డారు. వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ఆదివారం వెలువడిన తెదేపా నాయకుడిపై వైసిపి మూకల దాడి కథనానికి కదిలిన తెదేపా నాయకులు ఈ సందర్భంగా భాదితుడికి అండగా నిలబడి వేర్వేరుగా మాట్లాడుతూ గతంలో ప్రశ్నిస్తే దాడులు జరిగాయి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటే కూడా దాడులు జరుగుతున్నాయి ఇదేనా మీ సైకో పాలన అంటే మీ అధినాయకుడు కులం చూడం,మతం చూడం,ప్రాంతం చూడం అంటూ పెద్దపెద్ద ప్రకటనలు ఇస్తూ కల్లిబొల్లి మాటలు మాట్లాడుతుంటే..?మీరేమో ఇలా దాడుల పరంపర కొనసాగిస్తున్నారన్నారు. తెలుగు తమ్ముళ్లపై గాని,ప్రజలపై గాని ఇలా దాడులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులు కూడా ఇలా పాలకుల అడుగులకు మడుగులు అద్దడం వారి వృత్తికే సిగ్గుచేటుతనమన్నారు. మీరు చేసిన,చేస్తున్న దాడులే మీ రాజకీయ పతనానికి చమరగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మైనార్టీ నాయకుడు సికిందర్‌ను వారి కుటుంబ సభ్యులను దాడికి గల కారణాలు తెలుసుకుని మీ కుటుంబానికి మేము,తెదేపా పార్టీ అండగా,అడ్డుగా ఉన్నామని మనోధైర్యం ఇచ్చారు. పోలీసుల నుంచి మరలా ఏ కబురు వచ్చినా మాకు తెలియజేయండి స్టేషన్ ముందు పసుపుదళమే మీకోసం నిలబడుతుందని భాదితుడికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ - ఆకలి నివారణ




**కర్నూలు న్యూసిటి, జనవరి 22, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ, ఆకలి నివారణ చిన్నపిల్లల్లో క్యాన్సర్ మధుమేహం అనే ఐదు అంశాలపై లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తిపట్టణం శ్రీ విరుపాక్షరెడ్డి కన్వెన్షన్ హాల్ నందు 316జె మూడవ క్యాబినెట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధులుగా డి స్ట్రిక్ట్ గవర్నర్ రామచంద్రప్రకాష్‌రావు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రెటరీ లయన్ పసుపుల సుబ్రమణ్యం, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వై నాగేశ్వర్‌యాదవ్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎం గౌతమ్, లయన్ కృష్ణమూర్తి, లయన్ పద్మనాభయ్య, పిడిజి లయన్ అమృతవల్లి,పిఎం జెఎఫ్ లయన్ రవికుమార్,చిన్నపరెడ్డి, పి సీతారామారావు, బి నాగమహేష్, పిడిజి డా.బాలమద్దయ్య, ఎవిఆర్ ప్రసాద్, లయన్ దుర్గా నాగేశ్వర్‌రావు,లయన్ కిశోర్ కుమార్, లయన్ శ్రీకాంత్, లయన్ నాగేశ్వర్‌రెడ్డి, ఎంజెఎఫ్ బి శ్రీకాంత్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సేవా సంస్థల్లో మొట్టమొదటిస్థానంలో ఉంది.దాదాపు14.3 లక్షల సభ్యులతో 49,000 క్లబ్స్‌తో 200పైగా దేశాలలో 105 సంవత్సరాలుగా విస్తరించివున్న లయన్స్ సేవా సామ్రాజ్యం ఎప్పుడు ఎవరికి ఏమి కావాల్సి వచ్చినా అక్కడ మేం సేవ చేస్తామంటూ అవసరమైన ప్రపంచానికి సేవచేస్తు సర్వింగ్ వరల్డ్ నీడ్ అని ముందుకు వెళ్తున్నామన్నారు. లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ సంస్థ సేవలు దృష్టి పర్యావరణ పరిరక్షణ, ఆకలి నివారణ చిన్నపిల్లల్లో క్యాన్సర్ మధుమేహం అనే ఐదు అంశాలే కాకుండా యువతకు సంబంధించి ప్రకృతి వైఫరిత్యాల సందర్భంలో ఇతర మానవత్వ కార్యక్రమాల సేవా రంగంలో ముందుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ జాన్సన్ అండ్ జాన్సన్, ఇఎస్‌పిఎన్ లాంటి దిగ్గజ కంపెనీలతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి భాగస్వామ్యం అవుతూ స్పెషల్ ఒలంపిక్స్ కూడ నిర్వహిస్తున్నారు. భారతదేశంలో 1968 సంవత్సరం నుంచి 8,350 క్లబ్స్ ద్వారా 2,86,000 మంది సభ్యులతో 2 వేలకు పైగా ప్రాజెక్టులతో రూ.700 కోట్లకు పైగా ఆర్థిక భాగస్వామ్యంతో మంత్రిత్వ ఆమోదదంతో ముందుకు సాగుతున్న సేవా సంస్థ లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ సంస్థ. ఈక్లబ్ ద్వారా మరెన్నో పేదలకు సేవలు అందించడం ప్రతిఒక్కరికి ఆనందంగా ఉందని తెలిపారు.

# ఉచిత వైద్యశిభిరం..



**ఎమ్మిగనూరు ,జనవరి22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలగట్ల గ్రామంలో చిరంజీవి హస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని డాక్టర్ చిరంజీవి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసంధర్భంగా డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి సమస్యలపై జాగ్రత్తలు పాటించాలని రోగులకు వివరించారు. సుమారు వందమందికి పైగా పరీక్షలు నిర్వహించామని చాలా మందికి పైగా పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా కంప్యూటర్‌తో కంటి పరీక్షలు, కుట్లు ఇంజక్షన్ లేకుండా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. అలాగే వైద్యశాల నందు చర్మవ్యాధి, చెవి, ముక్కు, ఊపిరితిత్తులకు సంబంధించిన డాక్టర్లు కూడ అందుబాటులో ఉంటారని తెలిపారు. చెవి,ముక్కు,గొంతు పరీక్షలకు ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స చేయబడుతుందన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, భీమేష్‌లు పాల్గొన్నారు.

# సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి22,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.



# జలాధివాసం వీడుతున్నా సంగమేశ్వరుడు



**కొత్తపల్లి,జనవరి 22,ప్రభాతవార్త:** శ్రీశలం జలాశయంలో కృష్ణాజలాలు క్రమంగా తగ్గు ముఖం పట్టడంతో జలాదీవాసంలోకి వెళ్ళిపోయిన సప్తనదుల సంఘమేశ్వర ఆలయం క్రమంగా బయటపడుతోంది. ఆదివారం నాటికి నీటి మట్టం 843 అడుగులకు మేర తగ్గింది. గర్భాలయం ప్రాకారం వరకు దర్శన మిస్తుంది. మరో నాలుగు అడుగుల మేర నీటి మట్టం తగ్గితే గర్భాలయం పూర్తిగా కనిపిస్తుంది. మరో వారం రోజుల్లో పూర్తి ఆలయ దర్శనం భక్తులకు లభించే అవకాశం ఉందని ఫిబ్రవరి ఒకటో తేదీ భీష్మ ఏకాదశి రోజు ప్రత్యేక పూజలతో సంగమేశ్వరాలయంలో పూజలు ప్రారంభమవుతాయని సంగమేశ్వర ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంధాలు చదవాలి




**కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతవార్త:** నేటి కాలంలో మానవుడు ప్రొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరుకు ఎన్నో అలోచనలు, ఎన్నో ప్రయాసాలు, ఎన్నోసుఖ దుఖాలలో మునిగి సంపాదనే ధ్యేయంగా బ్రతికి చివరికి ఏది ఉన్నా తృప్తిలేకుండా చస్తున్నాడే తప్పా తను సృష్టించిన దేవున్ని తెలుసుకోవడానికి కూడ సమయం లేదంటూన్నాడు. దేవుడిని పూజించడమే కాకుండా ఆయన అందించిన గీతాజ్ఞానం ద్వారా కర్మ విధానం తెలుసుకొని యోగం అచరించి మోక్షం పొంది ఈ జనన, మరణ చక్రం నుంచి బయటపడాలని భగవంతుడి మాటగా తెలియజేశారు. త్రైత సిద్దాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంధాలు చదివి, స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొనిప్రజలందరు జ్ఞానులుగా మారాలనే ఉద్దేశ్యంతో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞానవేదిక-ప్రభోద సేవా సమితి కల్లూరి కమిటీ అధ్యక్షులు, సభ్యులు పురశోత్తమ్, నాగభూషణం, నాగసుంకన్న, శేషు, హోర్షవర్ధన్, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు, అనిల్, అజయ్, శివ, లత, ధనలక్ష్మీదేవి, ఆశోక్ అక్షిత్, అవినాష్ తదితరులు పాల్గొని ధర్మ ప్రచారం నిర్వహించారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**గడివేముల, జనవరి22, ప్రభాతవార్త ;** ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో డ్రైవర్‌ల చేరిక సందర్భంగా మండలకేంద్రమైన గడివేములలో ఆదివారంనాడు సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.లక్ష్మణ్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెన్నబాల వెంకట్‌లు జెండా ఎగరవేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.లక్ష్మణ్, సీఐటీయూ జిల్లల కార్యదర్శి వెన్నబాల వెంకట్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రవాణణ రంగం పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ముఖ్యంగా ఆటో ట్రాలీ డ్రైవర్ల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, రోడ్డు రవాణా రంగం భద్రత చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల సరుకుల ధరలను అదుపు చేయాలని, ప్రతి గ్రామానికి నూతనంగా రోడ్ల నిర్మాణ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ట్యాక్స్ పేరుతో మోయలేని భారాలు వేయడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ఆటో డ్రైవర్లతో ఐక్యంగా ముందుకు కదిలి పోరాటాలకు సిద్ధం కావాలని డ్రైవర్ల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెన్నబాల వెంకట్, రామకృష్ణ, షేక్‌బాబు, శివుడు, అస్లాంబాషా, సామన్న, ప్రభాకర్, నారాయణ, శ్రీరాములు, పెద్దన్న, నారాయణ, సుబ్బారావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాసవీ కన్యకా ఆత్మార్పణ దినం

**- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్త**

**గడివేముల, జనవరి22, ప్రభాతవార్త ;** స్థానిక అమ్మవారిశాలలో సోమవారంనాడు వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా తెలిపారు. ఉదయం శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం, వాసవీమాత అష్టోత్తరం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు ఆలయ అర్చకులు సత్యనారాయణశర్మ, వసంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మూత్రపిండాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**నంద్యాల హాస్పటల్, జనవరి 22, ప్రభాతవార్త:** మూత్రపిండాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని ప్రముఖ యూరాలజి నిపుణులు డా.శ్రీకాంత్‌రెడ్డి, నెఫ్రాలజి నిపుణురాలు డా.కీర్తిరెడ్డి పేర్కొనా న్నరు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాలశాఖ అధ్వర్యంలో బాలాజీ కిడ్నికేర్ అసుపత్రిలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు.నంద్యాలశాఖ అధ్యక్షులు డా.జప్రుల్లా అధ్యక్షతన, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.జి.రవికృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో డా.శ్రీకాంత్‌రెడ్డి, కీర్తిరెడ్డిలు మాట్లాడుతూ మూత్రపిండాల శస్త్రచికిత్స ల్లో వచ్చిన మార్పులను ముందస్తు జాగ్రత్తల గురించి వివరించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ వైద్యవిద్య పూర్తిచేసిన తరువాత వైద్యసేవలు అందించే క్రమంలో భాగంగా నిరంతరం వైద్యవిజ్ఞానంలో వస్తున్నమార్పులను అధునిక విధానాలను తెలుసుకోవాల్సి న అవసరం ఎంతో ఉంటుందన్నారు. తద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిరంతర వైద్యకార్యక్రమాలకు ప్రతివైద్యుడు తప్పనిసరిగా హాజరుకవాలని ఆయన కోరారు. అనంతరం డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.కీర్తిరెడ్డిలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. సమావేశంలో ఐఎంఎ నంద్యాల అధ్యక్షులు డా.జప్రుల్లా, డా.చంద్రశేఖర్, కోశాధికారి డా.అనిల్‌తో పాటు నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొనా న్నరు.

# నేటి నుండి శ్రీ శ్యామల నవరాత్రులు

**ఎమ్మిగనూరు క్రైం,జనవరి22 ప్రభాతవార్త:** జనవరి 22 నుండి 30వ తేది వరకు శ్రీ గాయత్రీ దేవాలయము నందు శ్రీ శ్యామల నవరాత్రులు ప్రారంభవుతున్నట్లు ఆలయ ఆర్చకులు నరహరి శాస్త్రీ తెలిపారు. ఈకార్యక్రమాలను గాయత్రి మాతృమండలి మరియు బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో ప్రతి రోజు విశేషంగా అలంకరణ చేసి సాయంత్రం కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కావున ఈనెల 30 వరకు జరుగు శ్రీ శ్యామల నవరాత్రుల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఈనెల 26 నుంచి పట్టణంలో ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన అదేశాల మేరకు ఈనెల 26వ తేది నుంచి పట్టణ వ్యాప్తంగా జిల్లా పరిధిలోని అన్నిషాపుల యందు ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం విధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనరు చింతా రవిచంద్రారెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. పట్టణంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీలో అడ్మిన్ సెక్రెటరీ, ప్లానింగ్ సెక్రెటరీ, శానిటరీ సెక్రెటరీ, మహిళా పోలీస్ టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఉంటారన్నారు. ప్రతిసచివాలయ పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై వార్డుల్లో పర్యటించి తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికను అందజేయాలన్నారు. ఫ్లేక్సిలను తయారుచేయడం, నిల్వ ఉంచడం, ప్రదర్శించడం చేయరాదు. ప్లాస్టిక్ ఫ్లేక్సి మేటీరియల్ తయారుచేయడం గానీ, దిగుమతి చేసుకోవడం నిషేధించబడ్డాయి. నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై జరిమానాలు విధించబడును, రూల్స్ అధికమించిన యేడల ఒక చదరపు అడుగు రూ.100ల చొప్పున అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. పట్టణంలో ప్రజలందరికి తెలియపరచాలని ఈనెల 24న మున్సిపల్ టౌన్ హాల్ నందు ఫ్లేక్సి తయారిదారులకు, రిటైల్ వ్యాపారులకు, అన్ని వ్యాపార సంఘాలకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక సమావేశాన్నిఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**DHONE MUNICIPALITY**
Poola Bazar, Dhone, Telephone No 08516-223281,
e-mail id: mc.dhone@cdma.gov.in

**E-Procurement Tender Notice**

E-Tender :
**Tender Notification No:-** Tender Notice No.02, 03/General Fund/2023/E1, Dt.21/01/2023 of Dhone Municipality.

| | |
|---|---|
| **Name of the Grant** | **: BT & CC Patches General Funds 2022-23.** |
| **No. of works** | **: 02 (1st Call)** |
| **Last date and time of receipt of Tenders** | **: 08.02.2023 Time: 04:00 P.M** |
| E-Tender Website | : **https://tender.apeprocurement.gov.in** |
| E-Mail ID for Clarifications / Communication | : **mc.dhone@cdma.gov.in** |

**Note:** Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's: 9949588370 & 9949588372.

Further details can be seen @ e-procurement market place at **www.tender.apeprocurement.gov.in.**

**Sd/- (M.Venkateswarlu)**
Commissioner
Dhone Municipality

# అనుమతులు లేకున్నా.. సాగిపోతున్న అక్రమ కట్టడాలు



**శ్రీశైలంప్రాజేక్టు, జనవరి22, ప్రభాతవార్త**
శ్రీశైలంప్రాజేక్టు, సుండిపెంట కాలనీలో కబ్జాలు, భూ దందాలు, అనుమతులు లేని అక్రమ కట్టాడాలకు కేరాఫ్ ఆడ్రస్‌గా మారింది. సుండిపెంట కాలనీ అంత జలవనరుల శాఖ పర్యవేక్షణలో ఉంది. కాగా సుండిపెంట కాలనీలో బస్టాండు మొయిన్ బజార్‌లో జలవనరులశాఖ అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలు విచ్చల విడిగా సాగిపోతున్నాయి. అక్రమ కట్టడాలతో ప్రదాన వీదులన్ని కుచించుకోని పోతున్నాయి. నిర్మాణ ప్రక్రియలో ప్రదాన రోడ్లపైనే కంకర, ఇసుక, వాహనాల రాకపోలతో కాలనీ ప్రజలు ఇబ్బందులు గురిఅవుతున్నారు. అక్రమ కట్టడాల వద్ద పాధచారులకు ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయోనని భయం గుప్పిట్లో కాలనీ ప్రజలు బీతిల్లుతున్నారు. కట్టడాల యజ మానులు తమకేమి పట్టదనట్లుగా వ్యవహరించే తీరు కాలనీ ప్రజల్లో విమర్శలు వేళ్లవేత్తుతున్నాయి. ఇటువంటి కట్టడాలను నిలువరించాల్సిన జలవనరుల శాఖ ఆదికారులు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తు పోతున్నారనే మిమర్శలు కూడా లేకపోలేదు. ఈ నేఫధ్యాంలోనే అనుమతులు లేకుండా దర్జాగా భవంతులకు పునాదులు వేసిన యజమానులు జలవనరులశాఖలో కొందరికి రూకలు పంచినామని ప్రచారం చేయడంతో కాలనీ వాసుల్లో మరింత చర్చజరుగుతుంది. ఈ ప్రచారంలోనే తెరవేనుక జలవనరుల శాఖలో కొందరు తెరవేనుక ఉండి నడిపిస్తున్నారనే అంశం కాలనీలో పుకార్లు శికార్లు చేస్తున్నాయి. నిర్మాణ కట్టడాలు జరుపుతున్న యజమానులపై జలవనరుల శాఖ ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తుందో వెచి చూడాలి స్ఉంది.

## ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి..
# కేసీకి నీరువిడుదల

**పగిడ్యాల, జవనరి 22, ప్రభాతవార్త**
పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి కేసీ కెనాల్‌కు 4.90 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. శనివారం ఒక పంపు నుండి 2.45 క్యూసెక్కుల నీరు విడుదల చేయగా అదివారం మరోక పంపు నుండి కెసి కెనాల్‌కు 2.45 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కేసి కెనాల్ డిఈ తిరుమలేశ్వరెడ్డి కెసికెనాల్ అయకట్టుకు సాగునీరు అందించాలనీ సూచనమేరకు 4.90క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డీఈ శకుంతల తెలిపారు.



## నేడు కలెక్టరేట్‌లో స్పందన..

**నంద్యాల రూరల్, జనవరి 22, ప్రభాతవార్తః**
నంద్యాల పట్టణం కలెక్టరేట్ కార్యాలయంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఒకప్రకటలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. వచ్చిన అర్జీదారులు దరఖాస్తులు తీసుకొని వారికి రసీదు ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులు తమ తమ నివేదికలతో సమావేశానికి హాజరుకవాలని లబ్దిదారులు ఏవరైనా ఫిర్యాదుచేస్తే అప్పటికప్పుడు సమాధానం చెప్పగలిగే రిపోర్టు అధికారుల వద్ద ఉండాలని ఆయన సూచించారు. సమావేశానికి గైర్హాజరు కాకుండా సమయానికి సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

## యువతి ఆత్మహత్య

**అవుకు, జనవరి22, ప్రభాతవార్త:**
అవుకు పట్టణంలోని ఈబీసీ కాలనీకి చెందిన ఓ యువతి ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఈబీసీ కాలనీలోని కంబగిరి, శారద దంపతుల పెద్ద కుమార్తె సాయి సుజాత(20) అనే యువతి టీటీసీ పూర్తిచేసి ఇంటి వద్ద ఉంటుంది. దాదాపు ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడు తుండేదని ఆసుపత్రుల్లో చూపించినా నయంకాకపోవడంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని వారు తెలిపారు. యువతి తల్లి శారద ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## శ్రీశైల యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు



**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:**
బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శ్రీశైల క్షేత్రంలో మైసురా దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదనందా స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అతిరుద్ర యాగంలో పాల్గొన్నారు. యాగం అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మైసురా దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదనందా స్వామి ఆశీసు స్లు తీసుకున్నారు. శ్రీశైల మల్లికార్జున స్వామి శ్రీ భ్రమరాంబికదేవిలను కూడా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ దర్శించుకున్నారు. వారికి దేవాదాయశాఖ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు శ్రీ మల్లి కార్జునస్వామి శ్రీ భ్రమరాంబిక దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు.

## రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్న జగన్..బివి

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి22 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మరచి రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు పరుస్తున్నాడని దానికి నిర్వచనమే జీవో నెంబర్ 1 అని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వర రెడ్డి మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి తుగ్లక్ నిర్ణయాల వల్ల అభివృద్ధి అనేది రాష్ట్రంలో కనుమరుగై సుమారు 20 సంవత్సరాలు వెనక్కి నెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఎవరైనా పాదయాత్రలు చేసుకునే స్వేచ్ఛ ఉందని వారిని అడ్డుకునే ప్రభుత్వాలని ఎక్కడా చూడలేదని చెప్పి నీతులు వల్లించి ఈరోజు జాతీయ టిడిపి ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి అడుగడున ప్రయత్నాలు చేస్తూ ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్ 1ను తీసుకువచ్చి పాదయాత్రకు అనుమతులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. యువగళం పేరుతో ఈనెల 27వ తేదిన సర్వమత ప్రార్థనల అనంతరం నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభమౌతుందని, వైసిపి నాయకులు ఎన్ని కుయుక్తులు చేసినా యువగళం పాదయాత్రను అడ్డుకోలేరని, రాష్ట్రంలోని ప్రతి ఇక్క కార్యకర్త సైనికుడై యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# బుద్ది చెప్పినవాడే గడ్డి తిన్నాడనే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి తీరు..

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి
- యువగళం పాదయాత్రకు ఎన్ని ఇబ్బందులు కలిగించినా ఆగదు



**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయా త్రను ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు సృష్టించినా నారా లోకేష్ పాదయాత్రను ఆపడం ఎవరితరం కాదని తెలుగుదేశం పార్టీ బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కారా ్యలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న జగన్‌రెడ్డి మోసాలను, మోసగారి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ డొల్లతనం, ప్రభుత్వం పై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత బయటపడుతున్నాయని అక్కసుతో కక్షపూరితంగా జీవో నంబర్ 1ను జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. అదే విధంగా చంద్రబాబు నాయుడు రోడ్‌షోలలో, బహిరంగ సభలలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను బయటపెడతారని జగన్‌మోహన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఏదో విధంగా చంద్రబాబు రోడ్‌షోలు, బహిరంగ సభలు, జనవరి 27న నారా లోకేష్ పాదయాత్రను ఆపాలనే దురుద్దేశ ్యంతో కందుకూరు, గుంటూరు ఘటనలను ఆధారంగా చేసుకుని జీవో నంబర్ 1ని తీసుకువచ్చారన్నారు. ఈ జీవోను తీసుకురావడానికి జగన్ సర్కారు 11 మంది పేదవాళ్లను కుట్రపూరితంగా హత్య చేసి ఆ నెపాన్ని చంద్రబాబు పై నెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జీవో నంబర్ 1ని తీసుకురావడంతో కందుకూరు ఘటనలో వైసీపీ కుట్రకోణం ఉందని, వైసీపీ వల్లనే ఉద్దేశ్యపూర్వకంగా అలజడి, తోపులాట సృష్టించారని దీని పై సీబీఐతో లోతుగా విచారణ చేయించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల, విపక్షాల గొంతునొక్కి ఎందుకు ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు ప్రజల్లో ప్రభుత్వం పై వ్యతిరేకత వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కనపడకుండా చేసేందుకు జగన్‌రెడ్డి ఈ నిరంకుశ జీవోను తెచ్చారన్నారు. ఇప్పటి వరకు కూడా ముఖ్యమంత్రి పరదాలు, బారికేడ్లు, పోలీసుల వలయం మధ్య దాక్కుంటున్నారన్నారు. నేడు ఇంకా బరితెగించి జీవోల చాటున జగన్‌రెడ్డి దాక్కుంటున్నాడంటే జగన్‌రెడ్డికి ఓటమి భయం తారాస్థాయికి చేరిందన్నారు. బుద్ది చెప్పినవాడే గడ్డి తిన్నాడనే సామెత లాగే జగన్‌రెడ్డి తీరు కనిపిస్తుందని సభలు, ర్యాలీలు పెట్టకూడదంటూ జీవో ఇచ్చిన వెంటనే రాజమండ్రిలో పెద్దఎత్తున ర్యాలీలు, సభలు ఏర్పాటు చేయడం నియంత విధానానికి నిలువుట్టదంలాంటిందన్నారు. అదే విధంగా రానున్న కాలంలో న్యాయస్థానాలను కూడా జగన్‌రెడ్డి నిషేధించినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదనిపిస్తుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్వేచ్ఛగా 3600కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తిస్థాయి భద్రత కల్పించిందని అదే చంద్రబాబు నాయుడి గొప్పతనమన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు జగన్ సభలు, పాదయాత్రలకు అనుమతులు ఇవ్వకపోయి ఉంటే జగన్‌రెడ్డి ఇంటిలో నుంచి కాలు బయట పెట్టేవారా అని ఆయన ప్రశ్నించారు. కాని జగన్‌రెడ్డి తన పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రతిపక్షాల పై నిర్భంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు, పాదయాత్రలు, ర్యాలీల పై నిషేధాలు విధిస్తూ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ ్యక్షులు టంగుటూరి శీనయ ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, పట్టణ అధ ్యక్షులు ఖాసీంబాబు, 2వ వార్డు మెంబర్ నాగేంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బల మద్దిలేటిరెడ్డి, పక్కీరారెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీపై నిందలు వేయడం తగదు



**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త ;** వైసీపీ పార్టీపై అనవసరంగా గుడిసె క్రిష్టమ్మ నిందలు వేయడం తగదని వైసీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి.దేవా పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి.దేవా మాట్లాడుతూ టీడీపీ పార్టీకి సంబంధించిన ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుడిసె క్రిష్టమ్మ అమరావతినగర్‌లో సికిందర్ అనే వ్యక్తి మీద ఆయన వ్యక్తిగత గొడవలు చేసుకుని ఎవరో దాడి చేస్తే ఆ దాడి వైసీపీ పార్టీ సంబంధించిన వారే చేశారని చెప్పడం సబబు కాదన్నారు. గొడవపడిన వ్యక్తి పేరు సికిందర్, వాళ్ళ ఎవరో మాకు తెలియదని చెప్పినా వినిపించుకోకుండా అక్కడ మీడియా వారి వద్ద మైకులు తీసుకుని వైసీపీ పార్టీకి సంబంధించిన వారే దాడి చేశారని, వైసీపీ పార్టీ సైకో పార్టీ అని ఆమె చెప్పడం పద్దతి కాదని హితవు పలికారు. ఎందుకంటే ఆమెకు ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పోయినప్పటి నుంచి ఆదోనిలో ఏ మారుమూలన గొడవలు జరిగినా అది కేవలం వైసీపీ పార్టీ వారే చేసి ఉంటారని నిందలు వేయడం సరికాదన్నారు. వాస్తవాలు ఉంటేనే మాట్లాడాలని సూచించారు. నిజానిజాలు ప్రజలకు తెలుసునని చెప్పారు.

## పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం

– ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి



**చెట్నహళ్లి(మంత్రాలయం), జనవరి22, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని పేదప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్‌ను వై.సీతారామిరెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యానికి అధిక నిధులు కేటాయించి ప్రజలు అరోగ్యంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. సుమారు రూ.17.50 లక్షలతో హెల్త్ సెంటర్ నిర్ మ్చినట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. అనంతరం గ్రామ నాయకులు ఇద్దరికి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్యాక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, పిఆర్‌డిఈ అశ్వత్థామ, ఏఈ నరసింహులు, సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప, నాయకులు నాగేంద్ర, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల విద్యార్ధీ విద్యార్థుల విద్య కోట్లు.. కోట్లు ఖర్చు

**కోవెలకుంట్ల, జనవరి 22, ప్రభాతవార్త :** పేద విద్యార్థినీ విద్యార్థులు అందరితో సమానముగా విద్యలో ముందుకు రావాలని విద్య కోసం ఏటా కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మాదేనిని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణ శివారులో ఉన్న ఎపి సాంఘిక సంక్షే శాఖ గురుకుల బాలికల పాఠశాల వార్షికోత్సము అదివారము సాయంత్రము ప్రిన్సపాల్ అద్యక్షతన నిర్వహించారు. ఈ వార్శికోత్సవమునకు యంయల్ఎ కాటసానిరామిరెడ్డి హాజరు కావడము జరిగింది. ఇందులో బాగంగా బాలికలు యంయల్ఎకు ఘన స్వాగతము పలికారు. ముందుగా ప్రాంగణములో ఉన్న సరస్వతీ విగ్రహానికి కాటసాని పూజలు చేశారు. అనంతరము ప్రిన్సపాల్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేషములో పాల్గొన్నారు., అక్కడ పట్టణ ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి మాజీ మార్కెట్ యాడు చైర్మన్ బివినాగార్జునరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరము ప్రిన్సపాల పాఠశాల ప్రగతిని యంయల్ఎ ముందుంచారు. అనంతరము యంయల్ఎ మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో ఎన్ని కాలేజిలు, పాఠశాలున్న గురుకుల పాఠశాల ర్యాంకును దాటలేవన్నారు. ముఖ్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థినీ విద్యార్థుల విద్య కోసం ఏటా కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు గతంలో ప్రభుత్వం పాఠశాలు అంటే ఒక విదమైన అపఖ్యాతి ఉండేది అలాంటి దానిని నేడు జగనన్న ప్రభుత్వం పాఠశాలలన్నీంటి కార్పరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేశారని చెప్పారు. ప్రస్తుతము చాలా పట్టణాల్లో కార్పరేట్ పాఠశాలు మూత వేసుకునే పరిస్తితి వచ్చిందని చెప్పారు. కార్పరేట్ పాటశాల్లో కంటే ప్రభుత్వం పాఠశాల్లోనే ఇంగ్లీసు విద్య మేటిగా ఉందని చెప్పారు. నాడు నేడు పోగ్రాం కింద పాఠశాల రూపురేఖలే మార్చమని చెప్పారు. అలాగే ప్రతి విద్యార్థి ఖచ్చితంగా పాఠశాలకు వెల్లాలనే సంకల్పము అమ్మ వడి పథకాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు ఉచితంగా దుస్తులు పాఠ్య పుస్తకాలు బూట్లు, బ్యాగులు పంపినీ చేయడము జరిగిందని చెప్పారు. అలాగే 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబులు అందించిన ఘన జగనన్నకే దక్కిందని చెప్పారు. మీరు మంచి విద్యను అభ్యసించి స్టేట్ ర్యాంకులు సాదించాలని కోరారు.



## గ్రామాలు అభివృద్ధి చేయక..ప్రజలపై.. భారాలు మోపుతున్న..వైసిపి ప్రభుత్వం..!

– ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ



**హోలహర్వి, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధి చేయక..ప్రజలపై భారాలు మోపుతుందని.. ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చాకిబండ బేవి నా హాల్ కొక్కర్‌చెడు గ్రామాల్లో ఆలూరు నియోజకవర్గ టిడిపి కోట్ల సుజాతమ్మ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామానికి విచ్చేసిన కోట్ల సుజాతమ్మకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ గ్రామప్రజలకు వైసిపి ప్రభుత్వం అరాచకాన్ని ఎండగట్టారు. ధరలు పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్న ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆరోపించారు. ఒక్క చాన్స్ అంటూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారన్నారు. 2024ఎన్నికల్లో వైకాపా పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి యువ నాయకుడు ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాగంటీశ్వర మండల దీక్షలు తీసుకున్న భక్తులు

– దీక్ష తీసుకున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి మండల దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి మండలదీక్షలు పొందారు. పాణ్యం ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ యాగంటిక్షేత్రానికి కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ ఉమామహేశ్వర్లకు అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే అర్చకుల ద్వారా మాల ధరించి దీక్ష తీసుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1991 నుండి యాగంటీశ్వరుని దీక్షలు క్రమం తప్పక పొందుతున్నారు. 1991లో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తొలిసారి దీక్షలు తీసుకుని దీక్షలను ప్రారంభించారు. ఇదే క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి 32వ పర్యాయం దీక్ష తీసుకున్నారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల దీక్ష, అర్థ మండల దీక్ష పాటించి మహాశివరాత్రికి దీక్ష విరమిస్తారు. మాఘమాసం మొదలు కావడంతో అర్చకులు శ్రీస్వామివార్లకు ఏకాదశి మహారుద్రాభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని పూజలో పాల్గొని తరించిపోయారు. ఎమ్మెల్యే కాటసాని వెంట ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి, శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, కోశాధికారి వై.రామారెడ్డి, ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, పురావస్తుశాఖ ఉద్యోగి శ్రీనివాసులు, పైపుల రామచంద్రారెడ్డి, బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవుడు, చిన్నా తదితరులు ఉన్నారు.

## బిజేపిలోకి భారీగా చేరికలు

**ఎమ్మిగనూరు, జనవరి22 ప్రభాతవార్త:** బిజేపి పార్టీలోకి ఆదివారం వందలాధి మంది వైసిపి కార్యకర్తలు భారీగా చేరారు. ముందుగా వీరికి స్థానిక బిజేపి పార్టీ ఇంచార్జీ కెఆర్.మురహరి రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారు గొనెగండ్ల మండలంలోని అల్వాల గ్రామం మద్దిలేటి, అల్లెమ్మ అధ్వర్యంలో 20 మంది, కులుమాల గ్రామం నుండి వైసిపి డేవిడ్ అధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు, పెద్దనెలటూరు, చిన్న నెలటూరు గ్రామాల నుండి బిజేపి కార్యకర్త గొర్ల స్వామి అధ ్వర్యంలో 30 మంది కార్యకర్తలు, యనగండ్ల పురుషోత్తం అధ్వర్యంలో 10 మంది, గాజులదిన్నె గ్రామం నుండి రామకృష్ణ అధ ్వర్యంలో 20మంది, ఎమ్మిగనూరు పట్టణంలోని 7,9 వార్డుల నుండి రాముర్తి, దేవేంద్ర అధ్వర్యంలో 25మంది, 14వ వార్డు నుండి వెంకటేష్ అధ్వర్యంలో 5 మంది, 16వ వార్డు నుండి అంజనమ్మ, సోమేశ్వరమ్మ అధ్వర్యంలో 15మంది మహిళలు, 19వ వార్డు నుండి బిజేపి కాసీం అధ్వర్యంలో 20 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా బిజేపి పార్టీ మీద ఉన్నటువంటి అభిమానంతో కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు, గొనెగండ్ల మండల అధ్యక్షులు సుదానాయుడు సమక్షంలో కెఆర్.మురహరి రెడ్డి చేతులు మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదంలో అవినీతి జరిగిం దని ఒప్పుకున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. జిల్లాలో వలసలు అరికట్టడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైయిందని వైసిపి పాలనపై అయన మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే గతంలో నేను ఎక్కడైనా అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పిన ఆయన భూ వివాదంలో మా బందువు అవినీతి చేశాడని ఒప్పుకున్నారు. ఇలా తనకుటుంబ సభ్యులతో కలసి అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యాశాఖ ప్రక్షాళనకు ప్రవీణ్‌ప్రకాష్ శ్రీకారం

**-ఉపాధ్యాయుల సస్పెన్షన్లు డిఇఓ, ఆర్జేడిలకు షోకాజ్‌నోటీసులు : రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

నంద్యాల విద్య, జనవరి 22, ప్రభాతవార్తః రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల కోసం నాడు నేడు పథకం కింద కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికి పేదలకు అందాల్సిన ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యంచేస్తున్నారన్న ఉద్దేశ ్యంతో రా ష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపరిచేదుకు అధికారుల ఉదాసీనత వైఖరీవల్ల విద్యాశాఖ ప్రక్షాళనకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ శ్రీకారం చుట్టారు. ఇటీవల నంద్యాల జిల్లాలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు సక్రమంగా లేదని డిఇఓలు, ఆర్జేడిలు తనిఖీలు చేపట్టడం లేదని వారి షోకాజ్ నోటీసులు జారిచేశారు. ఆదివారం ప్రత్యేక ఉత్తరు ్వలు జారీచేస్తు నేటి నుంచి ఎంఇఓలు, డిఇఓలు, ఆర్జేడిలు ప్రతిమండలంలోని ప్రభుత్వ, ప్రాధమిక, ప్రాధమికోన్నత ఉన్నత పాఠశాలల్లో అకస్మిక తనిఖీలు చేయాలని అదేశాలు జారీచేశారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయానికి వెళ్తున్నారా లేదా ఉదయం, సాయంత్రం, ఫెషియల్ అటెండెన్స్ నమోదు చేస్తున్నారా, ప్రతిరోజు ప్రార్థన సమావేశం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నిర్వహిస్తున్నారా, విద్యార్థుల అటెండెన్స్, మధ్యాహ్నభోజన పథకం పోటోలు, టాయిలెట్స్ పోటోలు, అన్నియాప్స్ అప్లోడ్ చేయడం, టీచింగ్ నోట్స్‌రాయడం, ఇయర్ ప్లాన్, లెసెన్‌ప్లాన్ అప్‌డేట్‌గా ఉంచుకోవడం, వర్కుబుక్కులు, నోట్ బుక్కులు దిద్దడం అన్నిరకాల పరీక్ష పత్రాలు దిద్ది వాటి వ్యాల్యుయేషన్ రాసి ఉంచడం, మార్కులను అన్‌లైన్‌లో నమోదుచేయడం, క్యాలెండర్‌ప్రకారం సిలబస్ కంప్లిట్ చేయడం, పేరెంట్స్ కమిటీ సమావేశం నాడు నేడు పనుల్లో లైట్లు, ప్యాన్లు, తరగతి శుభ్రంగా ఉంచడం, విద్యార్థుల యూనిఫాం, షూష్ ధరించాలి. జగనన్న స్కూల్ బ్యాగ్‌తో స్కూల్‌కు హాజరుకావాలి, విద్యార్థులందరు మధ్యాహ్నభోజనం తినేవిధంగా చూడాలి. విద్యార్థులు ఇంటినుంచి అన్నం తెచ్చుకొని పాఠశాలలో భోజనం చేసే వాటిని నిషేధించాలి. ఒక్కొక్క విద్యార్థికి బియ్యం, నూనె, కూరగాయాలు, కారం, ఉప్పు ఉపయోగించే విధానం తెలిసి ఉండాలి. పాఠశాలకు మంజూరైన నిధుల వివరాలు తెలియజేయాలని, విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌ల పరిశీలన, కరోనా కాలంలో విద్యార్థులకు అందించిన డ్రైరేషన్, కందిపప్పు వివరాలు, టెస్టుబుక్స్ వివరాలు అన్ని పాఠశాలల్లో పరిశీలనార్థం ఉంచాలని ఏమాత్రం నిబంధనలకు విరుద్దంగా ఉత్తర్వులు పాటించని వారికి తగిన చర్యలు తీసుకోబడతాయని ఆయన ఉత్తర్వులో పేర్కొన్నారు. ఉత్తర్వులను ఆర్జేడిలు, ఎంఇఓలు, డిఇఓలు పాటించి పాఠశాలలను పర్యవేక్షించాలని ఆయన ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

